REGD: NO H. 18 విడిప్రతి 0-20 పై. 22-1-65 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 3



'పాండవ వనవాసం'లో రాజసులోచన

# దేశంలో నేటి పరిస్థితి

## ఎల్లెడలా నిరాశా నిస్పృహ నిస్తబ్దతలు

*** శ్రీ టి. నాగేశ్వరరావు ***

[మేధావివర్గానికిచెందిన రాజధాని జర్నలిస్టులు కొందరు యిటీవల ఉత్తరాంధ్రజిల్లాలలో పర్యటించి అభివృద్ధికార్యక్రమాలతోపాటు, పల్లె-పట్టణప్రజల జీవనసరళులను, వారి భావవైఖరులను సన్నిహితంగా పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలన పర్యవసానంగా పై రచయితలో కలిగిన అభిప్రాయానుభూతులను దాపరికంలేని శైలిలో వ్యాసరూపంలో యిచ్చట ప్రకటిస్తున్నారు. ఇది విమర్శకాదు, కాంగ్రెస్ వ్యతిరేకధోరణి కాదు; దేశభవిష్యత్తునుగూర్చిన ఆవేదనాపూరితమైన అభివ్యక్తీకరణగా పరిగణించదగివుంటుంది.

— సం. జ. రై.]

రాజధాని నగరాల్లో అధికారాలతో, హోదాలతో సుఖమయ జీవితం గడిపే వారినిచూస్తే, ఈ దేశంలో సర్వత్రా సుఖశాంతులు నెలకొంటున్నాయనీ, ఆర్థిక పురోభివృద్ధి నిరాటంకంగా కొనసాగుతున్నదనీ తోస్తుందికాని జిల్లాలలో, పల్లె ప్రాంతాల్లో పర్యటించి, వివిధ వర్గాలకు చెందినవారిని కలుసుకొని సన్నిహితంగా మాట్లాడినప్పుడు, ఏక్షణంలోనైనా బ్రద్దలయ్యే అగ్నిపర్వతంపైన మనంవున్నామా అనిపిస్తుంది.

గతవారమంతా మన కోస్తాప్రాంతాల్లో కొందరు మిత్రులం పర్యటించడం సంభవించింది. విశాఖపట్టణం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, ఏలూరు, గుంటూరులలో మేధావులనదగిన లాయర్లు, డాక్టర్లు, పార్టీ రాజకీయాల్లో మునకలువేస్తున్న కార్యకర్తలు, ధార్మికరంగంలో పనిచేస్తున్న వారిని కలుసుకొని సుదీర్ఘంగా చర్చలు, సంభాషణలు చేశాం.

ఈ వర్గాలన్నింటిలోను గాఢమైన అసంతృప్తి వుందని వేరేచెప్పనక్కరలేదు. ఈవిషయం రాజధానుల్లోని పెత్తందార్లకు కూడా తెలుసు. నిజానికి పాపం, వారిలో కూడా ఏదో అసంతృప్తివుంది. ప్రజల్లో అసంతృప్తి కలిగినప్పుడు తిరుగుబాటు

పూనుకుంటారే" అంటే కానీయండి, అడుగడుగునా ఈ దోపిడీ అన్నా పోతుంది- అని జవాబు. "వారు వస్తే మాత్రం ఏంచేస్తారు? వీరంటున్నదికూడా అంతా ప్రభుత్వ పరంగా జరగాలనేకదా; ఇక ఎవరైతేనేం?" అని సమాధానం- ఈ ధోరణి పల్లెల్లో.

పట్టణాల్లో సమాధానాలు దురుసుగా వుంటాయి: అవును; (కమ్యూనిస్టు) విప్లవం ఎందుకు రాకూడదో చెప్పండి? కంది పప్పు రెండురూపాయలు కిలో. ఎటు చూసినా బంధుప్రీతి, అవినీతి, అధికార దుర్వినియోగం, ప్రజాధనాపహరణ. ఇందుకేనా స్వాతంత్ర్యం?

ఇదంతా అసంతృప్తిమాత్రమేకాదు, ఇందులో ఎంతో నిస్పృహవుంది. చేతకానితనంకూడావుంది. కేవలం అసంతృప్తే అయితే సంచలనానికి అవకాశముంటుంది. కాని అలాంటిదేదీకనపడలేదు. నిరాశా,

## ఉత్తరాంధ్రలో పర్యటించిన జర్నలిస్టు అనుభూతులు

చేస్తారు, తగిన నాయకత్వం లభిస్తే. కాని ప్రజలు కేవలం అసంతృప్తులుగా లేరు. వారిలో ఎనలేని ఔదాసీన్యం ఏర్పడింది. ఏమో ఎవరు ఎటుపోతేనేం, మనపనేదో మనం చూసుకుందాం అని ఎవరిమటుకు వారనుకుంటున్నారు. ఈ లంచాలు, అవినీతి, చేతకానితనం యిలాగా వుంటాయి; వీటిని తప్పించుకోలేము- అంటున్నారు. "పోనీ ఎన్నికల్లో మరొకరిని ఎన్నుకుంటేనో", అంటే "ఆ... ఎవరైతేనేమండి, అంతా యింతే" అంటారు. "మరి యిలా అయితే ఏ కమ్యూనిస్టులో విప్లవానికి

నిస్పృహ, నిస్తబ్దత అందులో కనపడుతుంది.

పటిష్ఠమైన వ్యవస్థతో ఏ కమ్యూనిస్టులో, ఆర్.యస్.యస్.వారో సాయుధమైన తిరుగుబాటు లేవదీసి కృతకృత్యులు కావడానికి అన్నివిధాలా అనుకూలమైన వాతావరణమిది.

ప్రభుత్వ శక్తి సామర్థ్యాలపైన, నిజాయితీపైన విశ్వాసం ఆదివరకెన్నడూ ఇంతగా సన్నగిల్లలేదు. ప్రజాస్వామ్యం కేవలం పార్లమెంటు శాసనసభలపైన ఆధారపడదు. అభ్యుదయకరమైన, ప్రజోపయోగకరమైన విధానాలకు అనుకూలంగా బలమైన ప్రజాభిప్రాయం వుండాలి. కుళ్లు అవినీతిలాంటి దురాచారాలపట్ల ప్రజల ధిక్కారం ప్రస్ఫుటం కావాలి. లేకపోతే ప్రజాస్వామిక వ్యవస్థను ఎవరో కొందరు స్వార్థపరులు స్వలాభంకోసం వినియోగించుకుంటారు. వారు ప్రజాశ్రేయస్సుకు దోహదంచేసే విధానాలు అవలంబించక, ఈనాటివలె అధికార దుర్వినియోగానికి దిగజారినప్పుడు, ప్రజలకు ప్రజాస్వామిక

# ఈ వాతావరణాన్ని తొలగించడానికి కాంగ్రెస్‌వాదులు నడుంకట్టాలె!

వ్యవస్థపైన, పద్ధతులపైన విశ్వాసం సన్నగిల్లుతుంది. అలాంటి స్థితిలో సువ్యవస్థీకృతమైనసంస్థ ఏదైనా పూనుకొని తిరుగుబాటును లేవదీయగలుగుతుంది. సాధారణ ప్రజకాని, మేధావులైనవారుకాని, ఎవరైనా చట్టవిరుద్ధంగా తిరుగుబాటుకు సంబంధించిన కార్యక్రమానికి పూనుకుంటే తమకేమీ పట్టనట్టు వూరుకుంటారు. 1948 లో భారతకమ్యూనిస్టుపార్టీ ఇలాంటి సాయుధ తిరుగుబాటు కార్యక్రమం కొనసాగించినప్పుడు, భారతప్రభుత్వం తనశక్తి సంపదనంతా కేంద్రీకరించి కమ్యూనిస్టుల వుద్యమం ఇటు తెలంగాణాలోను, అటు పశ్చిమబెంగాలులోనుమాత్రమే జరిగేట్టుగా పరిమితం చేయగలిగింది. రాను రాను అక్కడకూడా ప్రభుత్వం, సైన్యం కలిసి చేసినదాడులకుతట్టుకోలేక ఆవుద్యమాన్ని వారు విరమించుకోవలసివచ్చింది. కాని ఈసారి, కమ్యూనిస్టులు కలలు కంటున్నట్టుగా, నేపాల్, భూటాన్, సిక్కిమ్, నేఫా ప్రాంతం, అస్సాం, బెంగాలు ఆంధ్రప్రదేశ్, కేరళలో ఒక్కసారిగా కమ్యూనిస్టులు సాయుధ విప్లవానికి పూనుకుంటే, అటు సరిహద్దులపైన దినదినం వృద్ధిచెందుతున్న కమ్యూనిస్టుల సైనిక సమీకరణ, యిటు కమ్యూనిస్టుల సాయుధపోరాటం-రెంటినీ తట్టుకొనడం ప్రభుత్వానికి దుస్తరం కాకమానదు. దీనికితోడు ప్రజల్లో నిస్పృహ, ఔదాసీన్యం, నిశ్చేష్టత-ఇక ఫలితం ఎలా వుంటుందో వూహించుకోవచ్చును.

కమ్యూనిస్టులు చట్టవిరుద్ధమైనసాయుధ చర్యలకు పూనుకుంటున్నారన్న సమాచారం ప్రభుత్వానికి లభించడంవల్లనే వామపక్ష నాయకులపైన కఠినమైన చర్యను తీసుకున్నారు. వారందరినీ జైళ్లలో పెట్టారు. కాని ఇంతమాత్రంతో ఏమవుతుంది? ప్రజలతో కమ్యూనిస్టులకుకల సన్నిహిత సంబంధం, వారిరహస్యమైన ప్రచారవిధానాలు అసలే నిస్పృహకులోనై చేతనారహితులైన ప్రజల్లో మరింత కమ్యూనిస్టు అనుకూలమైన వైఖరి కలగడానికి తోడ్పడుతుంది. దీనికివ్యతిరేకంగా కాంగ్రెస్‌వాదులు రాజకీయంగా చేస్తున్న ప్రచారం కాని, దేశభక్తి ప్రబోధంకాని ఏమీలేదు. అసలు వారికి తీరికమాత్రం ఎక్కడుంది?

—కొరవ 7.వ పేజీలో

**** త్వరలో ****

నిర్మల DELUXE కాఫీపొడి

అసలు నీలగిరి గుండు కాఫీగింజలతో తయారుచేయబడును.

